RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి08 పేజీలు08 ఆదివారం 22 జూన్ 2025

# ఎన్నికల కోసమే రైతు భరోసా




మన సాక్షి గొంతుక డెస్క్ రైతు భరోసా డబ్బులు ఇవ్వకుంటే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పటాన్‌చెరు నియోజకవర్గంలో 22వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్‌పై వంటావార్పు చేసి దిగ్బంధం చేస్తామని ప్రకటించారు. రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కల్పించారన్నారు. వానకాలం సాగు మొదలైనా ప్రభు త్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ. 10 వేలు రైతు భరోసా డబ్బులు ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ నెలకు రూ.2వేలు ఇస్తే కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇచ్చినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశామన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీ ఊరట

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీ ఊరట లభించింది. 14 రోజుల రిమాండ్‌ను ఖాజీపేట రైల్వేకోర్టు తిరస్కరించింది.క్వారీ యజమాని మనోజ్‌రెడ్డిని బెదిరించిన కేసులో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది



## శుభవార్త చెప్పిన హైడ్రా కమిషనర్..



మన సాక్షి గొంతుక డెస్క్ హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను కూల్చివేసే సంస్థ మాత్రమే కాదని, పర్యావరణ హితమైన, సుస్థిర నగరాభివృద్ధికి దోహదపడే ఒక ముఖ్యమైన సంస్థగా రూపుదిద్దుకుందని రంగనాథ్ అన్నారు. గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. ఆ తేదీకి ముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు.. అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లమని స్పష్టం చేశారు. అయితే.. హైడ్రా ఏర్పాటు అయిన తర్వాత ఏదైనా అక్రమ కట్టడాలు వస్తే వాటిని ఏమాత్రం ఉపేక్షించకుండా తొలగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా అపారమైన బాధ్యత వహించాలని సూచించారు. "సర్వే నంబరు ఒకటి చూపించి, వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల బ్యాంకర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి," అని ఆయన హెచ్చరించారు. కేవలం సంబంధిత పత్రాలను పరిశీలించామనుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాల్సిన బాధ్యత రుణాలు ఇచ్చిన సంస్థలపైన ఉందని అన్నారు.

## యోగాంధ్రకు గిన్నీస్ వరల్డ్ రికార్డు

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం ఈ యోగా ఈవెంట్‌ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. దీనిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకునే విధంగా కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే 25 వేల మంది గిరిజన స్టూడెంట్స్‌తో 108 నిమిషాలపాటు 108 సూర్య నమస్కారాలతో విశాఖలో జరిగిన మెగా యోగా ఈవెంట్ గిన్నిస్ రికార్డ్ క్రియేట్ చేసింది. గతంలో సూరత్‌లో రికార్డును ఏపీ అధిగమించింది.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 20వ తేదీన 25వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చేశారని ఆయన తెలిపారు. ఇలా ఒకేసమయంలో అత్యధిక మంది సూర్య నమస్కారాలు చేస్తున్న రికార్డును క్రియేట్ చేయాలనుకున్నామని చంద్రబాబు అన్నారు. యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోదీనే ప్రధాన కారణమని ఆయన తెలిపారు.



## రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు

మన సాక్షి గొంతుక డెస్క్ దశాబ్దకాలంపాటు బీఆర్ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్లతరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు, భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో అధికారులతో మంత్రి శనివారం సమీక్షించారు

## 9 ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులు జమ

మన సాక్షి గొంతుక డెస్క్ శుక్రవారం వరకు 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. తాజాగా శనివారం రోజున 9 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంక్ అకౌంట్లలో రైతు భరోసా నిధులను జమ చేసింది. 1,06,516 మంది రైతులకు చెందిన 7.67 లక్షల ఎకరాలకు సంబంధించి 460.24 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టుగా ప్రభుత్వం తెలిపింది. దీంతో రైతు భరోసా కింద గత ఐదు రోజులలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 66.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 7770.83 కోట్లను జమ చేసింది.



మొత్తంగా రైతు భరోసా కింద రూ. 9 వేల కోట్లను 9 రోజుల్లో రైతుల ఖాతాలలో జమ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొలి రోజైన సోమవారం రోజున రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు ప్రభుత్వం జమ చేసింది. 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు 2,349.83 కోట్లు జమచేసినట్టుగా తెలిపింది.

## సీఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



మన సాక్షి గొంతుక డెస్క్ బనకచర్ల ప్రాజెక్ట్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సీపీఐ నేత నారాయణ తెలిపారుఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చొని.. ఈ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందేలా కృషి చేయాలని అన్నారు.ఎవరికీ నష్టం లేకుండా ప్రభుత్వాలు చూడాలని తెలిపారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు.



ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతుక : జూన్ 21 ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో జయశంకర్ సార్ విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిగా ముల్కీ ఉద్యమంలో 1969 ఉద్యమంలో ఉద్యమవంతులుగా అనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వని ఆరిపోకుండా మూడు దశాబ్దాల పాటు రాష్ట్ర అభిలాషను సజీవంగా ఉంచిన తెలంగాణ కర్మయోగి ,నిస్వార్థ నిరాడంబర విశ్వ మానవ తేజో మూర్తి కెసిఆర్ ప్రారంభించిన మాలిదశ తెలంగాణ ఉద్యమానికిదశబ్దంపైగా సైదాంతిక ఊపిరి లూదినా తెలంగాణ జ్ఞాన శిఖరం ఆచార్య జయశంకర్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షుడు పి రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్ ఉంగ్లం తిరుమల్, రహీం సూర్యవంశం గిరి చిట్యాల రాము మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు మాజీ జెడ్పిటిసి భీమన్న మాజీ ఎంపీపీలు సంధ్య తిరుపతయ్య సేనాపతి శివరాం రెడ్డి మతిన్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముకైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





ముస్తాబాద్ మన సాక్షి ప్రతినిధి దేశానికి వెన్నెముకైనా రైతును గుండెల్లో పెట్టుకోని చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంబి
ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుబిలి కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబి సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుబిసబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబిలికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్రముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుబి
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి ఎల్లా గౌడ్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొప్ప శంకర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ సీనియర్ నాయకులు ఓదేల శ్రీను బొప్ప వెంకట రమణ బొప్ప విష్ణు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## కొండూరి రవీందర్రావు చిప్పలపల్లి గ్రామంలో పరామర్శించడం జరిగింది

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో మాజీ టెస్క్యాబ్ చైర్మన్ శ్రీ కొండూరి రవీందర్ రావు చిప్పలపల్లి గ్రామంలో లోని జూకంటి హనుమంతరావు రామచంద్రరావు గౌతం రావు తండ్రి వెంగళరావు సంవత్సరికం కు హాజరు కావడం జరిగింది మరియు చిప్పలపల్లి గ్రామంలోని మాచేటి లచ్చయ్య తల్లి చంద్రకళ 20 రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం మరియు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు జూకంటి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుపై స్పందించిన ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిశంషాబాద్ విమానాశ్రయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య..హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి ని అర్ధ రాత్రి 1:30 గంటల సమయంలో శంషాబాద్ విమానాశ్రయంలోఅరెస్ట్ చేసి సుబేధారి పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని ముస్తాబాద్ మండల %దీ=ూ% పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం.ఒక ప్రజా ప్రతినిధిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి నిర్బంధిచడం ప్రజాస్వామ్యం కాదు కేవలం రేవంత్ రెడ్డి కక్ష సాధింపులు చేయడానికి కౌశికరెడ్డి ని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాము.ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ నాయకుల అందరి పైన కక్ష సాధింపులో భాగంగా అరెస్ట్ చేస్తున్నారు, ప్రజాస్వామ్య%శీ%లో ఇలాంటి అక్రమ అరెస్టులను మండల బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా కండిస్తుంది.వీటి అన్నిటికి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజా క్షేత్రంలో మూల్యం చెల్లించక తప్పదు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు , సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి , ఉమ్మడి జిల్లా మాజీ కో ఆప్షన్ సర్వర్ పాషా , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేష్,గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మిడీదొడ్డి శేరయ్య, ధబ్బేడా రాజు తదిదరులు పాల్గొన్నారు.



## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా...

ఖిల్లా గన్ పూర్ మండల్ (మన సాక్షి గొంతుక ): 21-6-2025 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాశనివారం వనపర్తి జిల్లా గిరిజన పాఠశాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అడిషనల్ కలెక్టర్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది . ఈ సందర్భంగా లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల కలిగే లాభాలు తెలియజేయడం జరిగింది



## భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన యోగ దినోత్సవం సందర్భంగా...

ఖిల్లా ఘనపూర్ మండల్ మనసాక్షి గొంతు క ):21-6-25పార్టీ పిలుపు మేరకు బీజేపీ యోగ కన్వీనర్ విప్పాటూరి విక్రమ్ కొ కన్వీనర్ బెన్నూరు ఆశన్న హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహకుడు పల్లటి దీర్ఘయువు ఆధ్వర్యంలో ఖిల్లా ఘనపూర్ మండల్ కేంద్రం లో పద్మ శాలి కల్యాణ మండ పం లో యోగ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లోమండల బీజేపీ అధ్యక్షుడు బుచ్చి బాబు గౌడ్ బిజె వై ఎం మండల్ అధ్యక్షుడు కొరిగేల గోపి విశ్వ హిందూ జిల్లా సేవా ప్రముఖ్ బెస్త శ్రీను మండల్ ప్రముఖ్ ఆంజనేయులు , నారాయణ %=ూా% ప్రముఖ్ భాస్కర్ జి, ఓబీసీ మోర్చా మండల్ అధ్యక్షుడు వెంకటేష్ బాలు టీం సభ్యులు పాలవాది రాజు, శతయువ్ క్యామ వేంకటేష్, మంగలి నర్సింహా మరియు గ్రామ యువ కులు మహిళాలు పాల్గొన్నారు.



## యోగా భారత సనాతన దర్మం ప్రపంచానికి పరిచయం చేసిన అద్భుత విద్య....



మన సాక్షి గొంతుక/మల్యాల భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శనివారం రోజున మల్యాల మండల కేంద్రంలో శ్రీ సాయి విద్యా మందిర్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని. శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేసి నేడు దాదాపు 190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని అన్నారు. చైనా అమెరికా జపాన్ వంటి దేశాలు తమ పాఠశాలల్లో యోగానులి ప్రవేశపెట్టాయన్నారు.లివన్ ఎర్త్ వన్ హెల్త్,ప్రపంచ శాంతిని ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేది భారతదేశం అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాల దయానంద్ గారు.మాజీ ఎంపిటిసి కొణిదెల రాజన్న. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. కిల్లేటి రమేష్. మహిపాల్ రెడ్డి. కొక్కెర మల్లేష్ యాదవ్. పోరెడ్డి రంజిత్. గడ్డం నడిపి మల్లేశం. కోను శ్రీనివాస్. గుండేటి గంగారం. నీలం రవి. రుత్త కిషన్. జిల్లాల రమేష్. తదితరులు పాల్గొన్నారు.



## ఆది పెరుమాండ్లు ఆలయంలో ధూప,దీప నైవేద్యం

మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట బ్లాక్ ప్రాంతంలో గల ఆది పెరుమాండ్ల దేవస్థానం లో దూప, దీప నైవేద్యం కొరకు స్థానిక ఎమ్మెల్యే సత్యం దృష్టికి తీసుకెళ్ళాగా అయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్, ప్రముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టుకు చెందిన చిరంజీవి అయ్యగారు శనివారం గుడిని తనిఖీ చేసి వెళ్లారు.ఈ కార్యక్రమం లోవేణు అయ్యగారు, తాళ్ల హరినాథ్, కొక్కుల బాబన్న, పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి.

## నామ కరణ డోలారోహణ కార్యక్రమం లో పాల్గొన్న...

-వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకుడు దాడి యోగ నంద రెడ్డి...



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 21(మనసాక్షి గొంతుక ):వనపర్తి జిల్లా కేంద్రం లో 26 వ వార్డు టీచర్స్ కాలనికి చెందిన కొండూరు శ్రవణ్ కుమార్ కుమారుడి నామక రణ-దోలారోహణ కార్యక్రమం జిల్లా కేంద్రం లో ని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ఆవరణలో ని మిని హల్ లో జరిగింది. ఈ వేడుక కు సతి సమేతంగా హాజరై చిరంజీవి విశ్వవిరాజ్ ను ఆశీర్వాదించినా వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకుడు దాడి యోగనంద రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దాడి ప్రభా రెడ్డి తదితరులు ఉన్నారు.

# యోగాతోనే జీవన శైలి మెరుగుపరుచుకోవాలి





శంషాబాద్, జూన్ 21 (మన సాక్షి గొంతుక, ఆర్.ఆర్.గౌడ్ ప్రతినిధి):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం శంషాబాద్‌లోని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో యోగా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు, పీఈటీ ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు... ఇది మనిషికి శారీరకంగా, మానసికంగా సమతుల్యతను కలిగించే శక్తివంతమైన సాధన. యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం వంటి ఎనిమిది అంశాలు కలిగిన యోగా విధానం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ప్రతి విద్యార్థి రోజూ యోగా చేయడం అలవర్చుకోవాలి" అని అన్నారు.పాఠశాల అసెంబ్లీలో యోగా ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియజేసిన ఆయన, మానవ శరీరానికే కాదు, మనస్సుకీ యోగా అవసరమని చెప్పారు. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని, దానిని జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో యోగా ప్రదర్శనలు చేస్తూ తమ ప్రతిభను చాటారు. పాఠశాల పీఈటీలు విద్యార్థులను సిద్ధం చేయడంలో కృషి చేశారు. ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, యోగా సాధనను ప్రోత్సహించేలా ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.

# యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

## శంషాబాద్ జిల్లాపరిషత్ హై స్కూల్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



శంషాబాద్, జూన్ 21 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్త, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి. వెంకటేష్ గౌడ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కె. మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఆర్. గణేష్ గుప్త మాట్లాడుతూ "ఆధునిక జీవితంలో శారీరక, మానసిక ఒత్తిడుల్ని అధిగమించాలంటే యోగా అత్యవసరం. ప్రతిరోజూ కనీసం అరగంట సమయాన్ని యోగా సాధనకు కేటాయిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చు. యువత, మహిళలు, వృద్ధులు అందరూ యోగా జీవనశైలిగా అవలంబించాలి" అని పేర్కొన్నారు.డి. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ "యోగా మనలో ఏకాగ్రతను పెంచుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. ప్రస్తుతం ఉద్యోగాల్లో పనిచేసే వారైనా, విద్యార్థులైనా, గృహిణులైనా %-% యోగా సాధన అనేది జీవితాన్ని సుసంపన్నంగా మార్చే మార్గం. ముఖ్యంగా యువత ఈ దిశగా ముందుకు రావాలి" అని సూచించారు.కె. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ"రోజురోజుకు పెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత వ్యాధులకు ప్రతిస్పందనగా యోగా ఒక సమగ్ర పరిష్కారం. హృదయ సంబంధిత సమస్యలైనా, మధుమేహం వంటి దీర్ఘకాలిక రోగాలైనా %-% యోగాతో నివారణ సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని గుర్తుంచుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళలు, యువకులు, విద్యార్థులు పలు ఆసనాలు చేసి నైపుణ్యం ప్రదర్శించారు. ప్రొఫెషనల్ యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో ప్రాణాయామం, ధ్యానం, శ్వాస నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఇది ఆరోగ్యపూరిత సమాజ నిర్మాణానికి ఒక గొప్ప ముందడుగుగా గుర్తింపు పొందింది.

# గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన యువకుడు

## కవ్వగూడలో కుక్కల బాలు ముదిరాజ్ సేవా కార్యక్రమం

### విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ %-% గ్రామస్థుల ప్రశంసలు పొందిన సేవా భావం






శంషాబాద్, జూన్ 21 (మన సాక్షి గొంతుక ప్రతినిధి రాజమోని రవీందర్ గౌడ్):శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో యువకుడు కుక్కల బాలు ముదిరాజ్ శనివారం ఉదయం తన వార్షిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిలులు, పలుకులు వంటి విద్యా సరఫరా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశాడు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల చైర్మన్ సాయిప్రియ, మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్, మాజీ వార్డ్ సభ్యులు రొడ్డ సత్తయ్య, మామిళ్ల కృష్ణ, రొడ్డ రాజు, ప్రభాకర్, నవీన్, విద్యార్థులు, బాలు ముదిరాజ్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ,గ్రామంలో చదివే ప్రతి విద్యార్థికి చిన్నవయసులోనే ప్రోత్సాహం అవసరం. మంచి విద్య ద్వారా వారు జీవితంలో ఎదిగి, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. ఆ ఆశయంతోనే ప్రతి సంవత్సరం నా వంతు సాయంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి అందించి, వారి లోనున్న సత్తాను వెలికి తీయాలనే సంకల్పంతో బాలు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు.ఈ యువకుడి సేవా దృక్పథం అందరికి ఆదర్శంగా నిలవాలి. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే యువత అవసరం. బాలు ముదిరాజ్ తలపెడుతున్న విద్యా పట్ల ఆత్మీయత అభినందనీయం" అని గ్రామ పెద్దలు తెలిపారు.చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవలో ముందుంటూ, గ్రామానికే గౌరవం తీసుకొస్తున్న బాలు ముదిరాజ్ సేవా పయనం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.



# రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

-రైతు భరోసా నిలిపివేయడం సరైనది కాదు
-ఈనెల 23న ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడ సామేలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. శనివారం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు రైతు భరోసాను నిలిపివేయడం సరైనది కాదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రంగారెడ్డి జిల్లాలోని 10 మండలాలకు రైతు భరోసా నిలిపివేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ కు ఆనుకొని ఉన్న మండలాలలోని రైతులు ఆకుకూరలు, కూరగాయలు పండించి చాలా అభివృద్ధి అయ్యారనే సాకుతో రైతు భరోసా నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. భూమిని సాగు చేసుకోని జీవిస్తున్న ప్రజలకు ఆసరా కావలసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై వివక్షత చూపడం సరికాదన్నారు. దాదాపు ఇబ్రహీంపట్నం మండలంలో 20వేల మంది రైతులకు రైతు భరోసా నిలిపివేశారన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఈనెల 23న ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మండల నాయకులు గణేష్, రమేష్, ముసలయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు....




ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 21(మన సాక్షి గొంతు క ):ఈనెల 17వ తేదీ అర్ధరాత్రి పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామంలో హత్యకు గురైన దళిత ఇంటేనికి రేణుక కుటుంబాన్ని నేడు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పరామర్శించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రేణుక ఇరువురి కుమారులు ముగ్గురు కుమార్తెలతో హత్యకు గురికాబడ్డ అంశాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రేణుక కుటుంబము చెప్పిన వివరాల ప్రకారం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన చాకలి దాసరి కురుమూర్తి అదే రోజు రాత్రి మా ఇంటికి వచ్చి మా అమ్మతో మాట్లాడి వారిద్దరూ బయటికి వెళ్లిపోయారు అర్ధరాత్రి 12 తర్వాత వరకు మా అమ్మ ఇంటికి రాకపోయేసరికి అనుమానం వచ్చి గ్రామములో చూడగా ఆచూకీ లభించలేదు18 వ తేదీ ఉదయం మా గ్రామానికి సంబంధించిన ఒక వ్యక్తి సమాచారం ఇవ్వగా మేము మా కులం వాళ్లు పాలివారు అందరం వెళ్లి శవం పడి ఉన్న స్థలానికి వెళ్లి చూసినాము. తర్వాత పోలీసు వారికి కూడా సమాచారం ఇవ్వడం జరిగిందనివనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎడవల్లి వీరప్ప భోజ రాజు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల వెంకటేష్ మాదిగ మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి గ్రామ పెద్దలు శివశంకర్ హనుమంతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి పోలీసులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు, ప్రతిరోజు యోగ చేయాలని సూచించారు. యోగ చేయడం వలన ఆధునిక జీవితములో శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించాలంటే యోగ అవసరమని అన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట సమయాన్ని యోగ సాధనకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తెలిపారు.

మన సాక్షి గొంతుక
ఆదివారం 22 జూన్ 2025



## పేదింటి విద్యార్థినికి ఆర్థిక చేయూతనిచ్చి అండగా
## నిలిచిన డాక్టర్ సింగిరెడ్డి.ప్రత్యూష....

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 21(మన సాక్షి గొంతు క ) కొత్త సుగూర్(పెబ్బేరు మండలం)గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త జూదం.రాజు ఇటీవల మరణించారు. రాజు కూతురు జూదం.మానస తిరుమల నర్సింగ్ కాలేజ్ (మిర్యాలగూడ) బి.ఎస్.సి నర్సింగ్ కోర్సులో అడ్మిషన్ కావడం జరిగింది. మానసను చదివించే ఆర్థిక స్థోమత తమకు లేదని మానస తల్లి సునీత సహాయం చేయాలని గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని కోరింది. వెంటనే స్పందించిన లిమాజీ మంత్రి గారు తన కూతురు డాక్టర్.సింగిరెడ్డి.ప్రత్యూష దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన లిప్రత్యూష మానస మొదటి సంవత్సరం కాలేజ్ ఫీజ్ 40000కడతానని లండన్ లో ఉన్న ఆమే డబ్బులు పంపియడంతో పార్టీ నాయకులు వారికి అందజేశారు. భవిష్యత్తులో మానస చదువుకు అండగా ఉంటానని లిడాక్టర్.ప్రత్యూషా హామీ ఇచ్చారు. జూదం.రాజు కుటుంబసభ్యులు లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి,డాక్టర్.సింగిరెడ్డి.ప్రత్యూష కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,పెద్దింటి.వెంకటేష్,పి.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్, ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు

### అబ్దుల్లాపూర్ మెట్ మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్:తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి, బోకేను అందించి శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్లాపూర్ మెట్ మండలం మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ రాజంపేట స్పెషల్ జూడిషియల్ మిజిస్ట్రేట్ ని బ్రహ్మంగారి మఠం లో కలిసిన పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు ఉమ్మడి కడప జిల్లా రాజంపేట స్పెషల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ శ్రీ పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు శంకర్ తో స్వామివారి విఐపి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి వేద మంత్రోచ్చారణ మధ్య తీర్థ ప్రసాదాలు అందజేశారు. పీఠాధిపతులు మరియు ఆలయ కమిటీ వారు ఆలయ విశిష్టతలను తెలియజేశారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కి ఒక అద్భుతమైన చరిత్ర ఉంది అని ఇక్కడికి రోజుకి వందలాదిమంది భక్తులు దైవ దర్శనానికి తరలివస్తారు అని పీఠాధిపతులు ఆలయ కమిటీ వారు స్పెషల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ శంకర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పివి ప్రసాద్ పసుపులేటి బ్రహ్మం పసుపులేటి వినోద్ మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని విరమించాలి. శాంతి నెలకొల్పాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ పాలస్తీనాలో దాడులు చేస్తూ పాలస్తీనాని దురాక్రమణ చేయడానికి ప్రయత్నిస్తున్నదని అలాగే ఇరాన్ మీద దాడి చేసి పసి పిల్లలని, మహిళలను, వృద్ధులను చూడకుండా యుద్ధ ఉన్మాదంతో ఉరకలేస్తున్నదని దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని వెంటనే యుద్ధాన్ని ఆపేసి శాంతిని చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య, పార్టీ జిల్లా కమిటీ నాయకులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల, ఈసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, బోళ్ల సాంబయ్య, శ్రీధర్, మధుకర్, యార ప్రశాంత్, వల దాసు దుర్గయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏకత్వం పేరుతో వాల్మీకి ఫౌండేషన్
# 17వ వార్షికోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి నిరాశ్రయులైన పిల్లల కోసం వాల్మీకి గురుకుల్ శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు గ్రామంలో ఒక సంరక్షణ గృహంలో పిల్లలకు వసతి, ఆహారం, విద్య, వైద్యం, మానసిక ఆరోగ్యం వంటి సౌకర్యాలు కల్పిస్తూ, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి వాల్మీకి ఫౌండేషన్ గత 17 సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ ఉన్నది. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలోని వేలాదిమంది విద్యార్థుల ముఖంలో నవ్వులు చూసేందుకు, ఒక లక్ష్యం కోసం అనేక చేతులు ఏకమై ఏకత్వం పేరుతో శనివారం వేడుకలను మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రపంచంలోనే పెద్దదైన స్కాల్ ఇంటర్నేషనల్ టూరిజం బాడీ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్ ఎస్ ఎన్ మోహన్, ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జి బి కే రావు ఈ వేడుకలకు హాజరై వాల్మీకి ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగావాల్మీకి ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సూర్య గణేష్ వాల్మీకి మాట్లాడుతూ... పేదరికం నిర్మూలించడానికి చదువు మాత్రమే ఏకైక మార్గమని భావించి సిడబ్ల్యుసి నిబంధనల మేరకు మేము అనేక మంది అనాథ విద్యార్థులకు వసతి, భోజనం, విద్య, వైద్య సౌకర్యాలు కల్పిస్తూ వారికి చక్కటి జీవితాన్ని చూపించడానికి ప్రయత్నం చేస్తూ, గ్రామీణ, గిరిజన ప్రాంతాలలోని పేద విద్యార్థులకు వారి చదువుకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, ఆట వస్తువులు, పాఠశాలకు నడుచుకుంటూ వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు, బాలిక విద్యను ప్రోత్సహించడానికి కృషి చేస్తూ, అమ్మాయిల వ్యక్తిగత అవసరాలను తీర్చుటకు ఎండ్ పీరియడ్ పావర్టీ బహిష్టు సమయంలో అవసరమైన పరిశుభ్రత ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి డబ్బు లేక ఇబ్బంది పడే చాలా మంది మహిళలు, బాలికలకు పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ప్రత్యూష సపోర్ట్ ద్వారా విద్యార్థులకు 3000 శానిటరీ ప్యాడ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం నుండి ప్రగతి రిసార్ట్ వారి సౌజన్యంతో గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు మూడు నెలల వసతితో కూడిన ఉపాధిశిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ హైదరాబాద్ వారి సహకారంతో వృత్తిపరమైనటువంటి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గ్రౌండ్ బ్రేకింగ్ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంద చెప్పడం జరిగింది. వాల్మీకి ఫౌండేషన్ కోఫౌండర్ హరి కిషన్ వాల్మీకి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువును ప్రోత్సహించడానికి నోటు పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ, ఆట వస్తువులు అమ్మాయిల కోసం శానిటరీ ప్యాడ్స్, సైకిల్స్ పంపిణీ చేయడంతో పాటు సమాజంలో నిరాశక్తి, నిరాశ గల పిల్లల యొక్క కలల సాకారానికి వింగ్స్ ఆఫ్ హోప్ అనే ప్రాజెక్టు ద్వారా ఐదు వందల మంది విద్యార్థులను విమాన ప్రయాణం చేయించడం తోపాటు, దేశ విదేశాలలోని నూట ఇరవై ప్రాంతాలలో గల ఆశ్రమాలలోని విద్యార్థులకు, వృద్ధులకు ఆహార రీత్యా పౌష్టిక విలువలు పెంపొందించుటకు ఎగ్ బ్యాంక్ సేవలను నిర్వహిస్తూ వినూత్నమైనటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ప్రతియేట వాల్మీకి ఫౌండేషన్ మండలంలోని పాఠశాలలన్నిటికీ విద్యాపరమైనటువంటి అవసరాలను తీరుస్తూ, పేద విద్యార్థుల చదువుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ గత నాలుగు సంవత్సరాలుగా చేదోడు వాదోడుగా ఉండి, పేద విద్యార్థుల చదువులకు ఎలాంటి లోటు లేకుండా దాతల సహకారంతో స్టడీ మెటీరియల్ అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వాల్మీకి ఫౌండేషన్ సభ్యులు అభిమాన్, ప్రియాంక, సూపర్వైజర్స్ నాయుడు, చిన్న, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలే నేటి తెలంగాణకు దారి



శంషాబాద్, జూన్ 21(మన సాక్షి గొంతుక)తెలంగాణ ఆత్మగా భావించబడిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సభను మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ చూపిన దిశలో నడిచినప్పుడే ప్రజల సాక్షాత్కార తెలంగాణకు ఆర్థిక, సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. విద్యారంగం నుంచి ఉద్యమం వరకు ఆయన చూపిన తపన ప్రతి తరం తెలుసుకోవాలి. తెలంగాణ వచ్చినా, ఆ రాష్ట్రానికి ప్రాణం పోసే ప్రజల పాలన, ఆత్మగౌరవం, సమానత్వం వంటి విలువలను కాపాడే బాధ్యత మనపై ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, హీరేకర్ రవి తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ"జయశంకర్ కలలు కండిన సమాజ నిర్మాణానికి ఇప్పుడు మొదలైన తెలంగాణ అభివృద్ధే నిదర్శనం. ఉద్యమంలో ఆయన చూపిన స్ఫూర్తితోనే రాజకీయాలు, పాలన కొనసాగాలి. యువతలో ఆలోచనా చైతన్యం తీసుకురావడమే నిజమైన నివాళి" అని అభిప్రాయపడ్డారు.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆయన ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

## పేద ప్రజలకు అండగా వాస్విక్ ఫౌండేషన్,



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచన్నపేట మండలంలోని పడమటికేశపూర్ గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో, ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు,ఈ వైద్య శిబిరంలో దాదాపు 326 మంది పైగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని, సద్వినియోగ పరుచుకున్నరు,కార్యక్రమంలో చల్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కి మరియు ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు,ఇలాంటి కారుక్రమాలు మా గ్రామంలో మరెన్నో జరపాలని కోరారు,కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ , వైద్య బృందం 22 మంది పాల్గొన్నారు, ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి, గోపాల్ ,నూకల నర్సిరెడ్డి, గౌరవ సలహాదార దునుకు వేలాద్రీ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత మానసిక ప్రశాంతతను పొందవచ్చు

### -ఇబ్రహీంపట్నం కోర్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ , ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ.. మనిషి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతి రోజు యోగ చేయాలని, అదేవిధంగా భారతదేశం ప్రపంచానికి ఈ యోగాను అందించడం గర్వకారణమని ప్రతి ఒక్కరు కనీసం రోజుకు ఒక గంట యోగ చేసి ఆరోగ్యంగా,ఆనందంగా, దృఢంగా ఉండాలని, తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్స్ శ్రీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ యోగా చేసి ప్రతి ఒక్కరూ తనలో ఉన్న నెగటివ్ ఎనర్జీని తీసేసి అందరూ పాజిటివ్ గా ఆలోచించి ప్రశాంతంగా, శాంతియుతంగా, ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ద%శీ% వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్ , ఉపాధ్యక్షులు వై భాస్కర్, లైబ్రేరియన్ నిట్టు పాండు,ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొట్టంల మల్లేష్ , సీనియర్, జూనియర్ న్యాయవాదులు, యోగ ట్రైనర్ గా నిండు రాజ వర్ధన్ రెడ్డి , అరవింద్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న మన ఆగారం ప్రకాష్



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 21(మన సాక్షి గొంతుక ) శ్రీ వనపర్తి శాసనసభ్యులు తుడి మేగా రెడ్డి ఆదేశానుసారం ఖిల్లా ఘనపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆగారం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వేళ ఈరోజు గ్రామంలోని లబ్ధిదారులు భూమి పూజా చేసి ముగ్గు పోయడం జరిగింది గూడు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరుస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసరు పేదలకు ఎంతో ముఖ్యమైన ఇంటి వసతి కల్పించినందుకు మన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి. మరియు మన ప్రియతమ నేత వనపర్తి ముద్దుబిడ్డ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి మరియు మన ప్రియతమ నేత వనపర్తి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి. సాయి చరణ్ రెడ్డి మరియు మన ఖిల్లా ఘనపూర్ యూవ నాయకులు ఆగారం ప్రకాష్ కి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ పేరుపేరునా ప్రతి ఒక్కరికి వారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేర్లు గ్రామ అధికారులు %ఎజూశీ% రాజు గారు, సెక్రటరీ రవితేజగారు, సింగల్ విండో వైస్ చైర్మన్ క్యామరాజు గోనెల శంకర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుని గా చిర్ర శ్రీధర్ రెడ్డి

కార్యదర్శి కోశాధికారులుగా వడ్డేమాన్ సుందర్, మరాటి మల్లేష్


జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేద్దాం

టీయూడబ్ల్యూజే – ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్






మేడిపల్లి మన సాక్షి గొంతుక మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మారిన పరిస్థితులకు అనుగుణంగా జర్నలిజం విలువలను పెంపొందించేందుకు గాను జర్నలిస్టులు సమన్వయంతో ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్ అన్నారు. శనివారం నాడు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్రాం రెడ్డి తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నాడు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఈ ఎన్నికలకు సమన్వయ కర్తలు గా వీఎస్ఎన్ రెడ్డి, కల్యారి ఎల్లయ్యలు వ్యవహరించగా . నూతన కమిటీ అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వద్దెమాను సుందర్, కోశాధికారిగా మరాటి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, మేడిపల్లి మండల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసిలో ఆకస్మిక బదిలీలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ గ్రేటర్ జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న పలువురు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను ఆకస్మికంగా బదిలీ చేస్తూ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలలో సెక్షన్ ఆఫీసర్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీలు ఉన్నారు. ఇటీవల జిహెచ్ఎంసి లో కొన్ని కీలక విభాగాల్లో పని చేస్తున్న అధికారులపై ఆరోపణలు వెళ్ళు వేత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. సాక్షాత్తు కొన్ని ఏరియా కార్పొరేటర్లు కూడా ఆఫీసర్లపై ఫిర్యాదులు చేస్తుండడంతో ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జిహెచ్ఎంసి పరిధిలో మరిన్ని విభాగాల్లో కూడా బదిలీలు ఉంటాయని సమాచారం. చాలా భారీ ఎత్తున జిహెచ్ఎంసిలో ఇండ్ల నిర్మాణాల కోసం ప్రత్యేక వసూళ్లు చేస్తున్నట్లు అధికారులకు సరియైన సమాచారం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.



# మంచాల ఋగ్వేద పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## పాఠశాల ప్రిన్సిపాల్ భానచందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల కేంద్రము లోని ఋగ్వేద పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భానుచందర్ మాట్లాడుతూ.. యోగ సాధన చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉండడం, మంచి ఆరోగ్యం, శ్రద్ధ, పట్టుదల ఏర్పడతాయి. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక ,మానసిక ప్రశాంతతను సాధించగలరని తెలిపారు. యోగ దినోత్సవం సందర్భంగా పిల్లలు వివిధ రకాల యోగాసనాలు చేశారు. యోగ ద్వారా పిల్లలకు శ్రద్ధ,ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.

# జూబ్లీహిల్స్ టికెట్ కోసం పోటీ పడుతున్న ఆరుగురు నేతలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ నేత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఆ నియోజకవర్గం ప్రస్తుతం కాళీ ఉంది. ఆ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఆరుగురు ముఖ్య నేతలు పోటీపడుతున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ టికెట్ నాదేనంటూ గత రెండు రోజుల ముందు అజారుద్దీన్ మీడియా ముందే చెప్పేశారు. ఈ టికెట్ పై ఫిరోజ్ ఖాన్ కూడా పోటీపడుతున్నట్లు తెలుస్తుంది. నవీన్ యాదవ్ అలాగే మాజీ కాంగ్రెస్ నేత దివంగత పి.జనార్ధన్ రెడ్డి కుమార్తె విజయ రెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. తాజాగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అలాగే వహీం ఖురేషి కూడా టికెట్ రేస్ లో ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీలో చేర్చ నడుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఆ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.

# బోయిన్ పల్లి కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ఇప్పిస్తానని 6 లక్షలు టోకరా..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ బోయిన్ పల్లి కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్ ఇప్పిస్తానని పలువురిని నమ్మించి సుమారుగా 10 మంది నుండి ఆరు లక్షలు తీసుకొని పరారైన వ్యక్తిపై బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. బోయిన్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమిత్ కుమార్ అనే వ్యక్తి దమ్మాయిగూడ కు చెందిన స్రవంతితో పాటు పలువురి వద్ద కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేశారు. నకిలీ అడ్మిషన్ కార్డులను బాధితులకు ఇచ్చి ఆ వ్యక్తి పారిపోవడంతో బాధితులు కేంద్రీయ విద్యాలయంలో ఆరా తీయగా అవి నకిలీ అడ్మిషన్లు అని తేలింది. మోసపోయామని గ్రహించిన బాధితులు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు అమిత్ కుమార్ ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# 65 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:65 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో పర్యటించిన అయన ముందుగా ప్రభుత్వ పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. తర్వాత అంగన్వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం అంగన్వాడీ టీచర్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 7వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో వారి సమస్యలపై అరా తీశారు. ఆహారం, త్రాగునీరు, స్కూల్ లో మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలోని నూతన పీర్ల కొట్టానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలోని నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం హరిజనవాడ వెళ్లే దారిలోని బ్రిడ్జ్ ను ప్రారంభించారు. అందులో సూక్ష్మ సమస్యల పరిష్కారం కోసం అయన వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇసి శేఖర్ గౌడ్ (మామ), మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, మూర్తి జంగారెడ్డి, జావీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన ప్రెస్ క్లబ్ క్యాతన్ పల్లి సభ్యులు



మన సాక్షి గొంతుక ప్రతినిధిఇటీవల రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ప్రెస్ క్లబ్ క్యాతన్ పల్లి సభ్యులు హైదరాబాద్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్నామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. అలాగే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరంద స్వామి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగరావు, కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి, ముఖ్య సలహాదారులు కలువల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య, ఉపాధ్యక్షులు కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు గౌతమ్ కుమార్, ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ ఉన్నారు.




# హత్యకు గురికాబడ్డ ఇంటెనికి రేణుక కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 21 (మన సాక్షి గొంతుక)ఈనెల 17వ తేదీ అర్ధరాత్రి పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామంలో హత్యకు గురైన దళిత ఇంటేనికి రేణుక కుటుంబాన్ని నేడు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పరామర్శించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రేణుక ఇరువురి కుమారులు ముగ్గురు కుమార్తెలతో హత్యకు గురికాబడ్డ అంశాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రేణుక కుటుంబము చెప్పిన వివరాల ప్రకారం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన చాకలి దాసరి కురుమూర్తి అదే రోజు రాత్రి మా ఇంటికి వచ్చి మా అమ్మతో మాట్లాడి వారిద్దరూ బయటికి వెళ్లిపోయారు అర్ధరాత్రి 12 తర్వాత వరకు మా అమ్మ ఇంటికి రాకపోయేసరికి అనుమానం వచ్చి గ్రామములో చూడగా ఆచూకీ లభించలేదు18 వ తేదీ ఉదయం మా గ్రామానికి సంబంధించిన ఒక వ్యక్తి సమాచారం ఇవ్వగా మేము మా కులం వాళ్లు పాలివారు అందరం వెళ్లి శవం పడి ఉన్న స్థలానికి వెళ్లి చూసినాము. తర్వాత పోలీసు వారికి కూడా సమాచారం ఇవ్వడం జరిగిందని వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎడవల్లి వీరప్ప భోజ రాజు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల వెంకటేష్ మాదిగ మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి గ్రామ పెద్దలు శివశంకర్ హనుమంతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి గొంతుక

ఆదివారం 22 జూన్ 2025




## మహంకాళి ఆలయ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 21 హైదరాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో త్వరలో జరగనున్న బోనాల జాతర నేపథ్యంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మహంకాళి జాతరకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఈనెల 29న ఘటాల ఊరేగింపు జూలై 13న బోనాలు 14న రంగం కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆలయ అధికారులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తారనీ రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో ఆయన స్వయంగా పర్యటించి ఆలయ పరిసరాలు పరిశుభ్రత పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో బిఆర్ఎస్ స్థానిక నేతలు ఆలయ అధికారులు పలువురు పాల్గొన్నారు.



## యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలం ,పోచన్నపేటలో శివాలయం లో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో యోగ నిర్వహించడం జరిగింది. అలాగే నరేంద్ర మోడీ పదకొండ సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి తెలియజేస్తూ గ్రామంలో ఉన్న ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ,మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, బిజెపి మండల కన్వీనర్ గణేష్, నాయకులు రవీంద్ర చారి, వెంకటేష్, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతలు ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోండి

### యాదాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు



జూన్ 21 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు మాట్లాడుతూ మచ్చలేని రాజకీయ నేత ,నిస్వార్థ సేవలకు చిరునామా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని అన్నారు,అధికారం ఉన్న లేకున్నా పదవులు ఉన్న లేకున్నా ప్రజా సేవే ధ్యేయంగా ప్రజల సమస్యలను తీర్చటమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న డైనమిక్ లీడర్ బీర్ల ఐలన్న మీద అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కోరారు, బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎందరికో సహాయ సహకారాలు అందించిన బడుగు బలహీన వర్గాల పెన్నిధి, జన నేత బీర్ల ఐలయ్య మన నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉండడం మన అదృష్టం అని,అన్న అంటే చాలు నేను వున్న అని అభయం ఇచ్చే ఐలన్న పై మతి భ్రమించి మాట్లాడుతున్న నేతలు కండ్లు పెద్దగా చేసుకొని చూడాలని,అభివృద్ధి విషయంలో మీ పాలనలో ఎలా చేశారు,ప్రస్తుతం ప్రభుత్వ విప్ గా బీర్ల ఐలయ్య బాధ్యతలు తీసుకున్న తరువాత అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందన్న విషయాన్ని గమనించాలని అభివృద్ధి అంటేనే ఐలన్న అని ప్రజా పాలన సాగిస్తున్న ఐలన్న తో మీకు పోలిక ఎక్కడ అని అన్నారు,ఇకనైనా బుద్ధిగా ఉంటూ ప్రజా పాలన ప్రభుత్వానికి,ప్రజలకు మద్దతుగా ఉండాలని సూచించారు,అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు,

## వికలాంగులకు సర్టిఫికెట్స్ కొత్తవి మరియు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 21 (మన సాక్షి గొంతుక)నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదరం క్యాంప్స్ ఈ నెల 23 నుండి జులై 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి పొందడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హాస్పిటల్ నందు వారికి సంబంధించిన రిపోర్ట్స్ మరియు కొత్తగా తీసిన %శ- ఞుఎ, ఖణ×ణ% తీసుకొని హాజరు కావాలని లేనియెడల తిరస్కరించబడునని సూచించారు. హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ లు జూన్- 23,30 మరియు జులై- 02,05,07,09,14 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి, జులై- 01,08,15 తేదీలలో కంటి, శారీరక వికలత్వం గల వారికి, జులై- 03,10 తేదీలలో శారీరక మానసిక వికలత్వం వారికి, జులై- 04,11 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం, శారీరక వికలత్వం గలవారికి సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింగరావు ఈ ప్రకటన ద్వారా తెలిపారు

## యోగ ఆరోగ్య ప్రదాయిని. ఎం ఈ ఓ. జి.సురేష్

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 21 (మన సాక్షి గొంతుక)స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఉదయం 7 గంటల 30 నిమిషాల నుంచి 9 గంటల వరకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు మరియు ధ్యానంను మండల విద్యాధికారి శ్రీ జి సురేష్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా యొక్క ఆవశ్యకతను , వివిధ ఆసనాల యొక్క ఉపయోగాలను తెలియజేశారు. యోగా అనేది శారీరక ,మానసిక దృఢత్వానికి ఉపయోగపడుతుందని, యోగ ఆరోగ్య ప్రదాయిని అని,వివిధ రకాల జబ్బులను యోగా ద్వారా, ధ్యానం ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు నిజమైన నివాళి అఖిలపక్ష కమిటీ

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 21 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎంఆర్సి భవనం ముందు ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి ఆయన విగ్రహానికి ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో దండోరా ఆంజనేయుల అధ్యక్షతన పూలమాలలతో ఘనంగా వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ ఆంధ్ర పెత్తందార్ల దోపిడీ నుంచి తెలంగాణను విముక్తిని చేయడానికి అహర్నిశలు అలుపెరుగక దేశ విదేశాల్లో అంతర్జాతీయ వేదికల్లో తన బానిని వినిపించి తెలంగాణ సమాజాన్ని ఏ కోన్ ముఖం చేసి పోరాటాన్ని నడిపించి భౌగోళిక తెలంగాణ సాధించిన ధీరోదాత్తుడు ఆయన కలలు కన్న సామాజిక తెలంగాణ సాధించవలసి ఉంది అందరికీ ఉద్యోగం ఉపాధి లభించిన నాడే నిజమైన తెలంగాణ వస్తుందని నమ్మి పోరాడిన వ్యక్తి అటువంటి వ్యక్తి ఆశయాలు ఇంకా నెరవేర్చాల్సి ఉందని వక్తలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, విజయ భాస్కర్ రెడ్డి, కురువపల్లయ్య, ప్రభాకర్, ఎండి తాహెర్, మాచర్ల ప్రకాష్, వినోద్, అశ్వ మారెప్ప, మోజెస్, మహేష్, నాగర్ దొడ్డి కిరణ్, భీమసేన రావు, నజీర్, నితీష్, జానీ, హనుమంతు, ఆనందరాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21, (మనసాక్షి గొంతుక) :యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చిల్పూరు మండల ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రైని ఎస్ఐ మహేష్ తో కలసి మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్యామ్ రావు, సౌభాగ్య లక్ష్మి, నర్సింహరావు, ప్రకాష్, లక్ష్మి, యాకూబ్ పాషా, అలకనంద, శోభారాణి, రమేష్, అరుణాదేవి, దేవ్ సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వేంకటేశ్వర స్వామి వార కల్యాణం

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూన్ 21, (మనసాక్షి గొంతుక) :చిల్పూరు మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామి వారి వార కల్యాణము వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ పట్టణాలు, గ్రామాల నుంచి అధిక భక్తులు పాల్గొన్నారు. అనంతరం తేజ మణి, హనుమంతరావు సుజాత దంపతులు, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వాస్తవ్యుల సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

### విదేశాలకు వెళ్తుండగా శంషాబాద్‌లో అరెస్ట్ చేసిన వరంగల్ పోలీసులు

శంషాబాద్/రాజేంద్రనగర్, జూన్ 21 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వరంగల్ సుబెదారి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఏదో వ్యక్తిగత పర్యటనలో భాగంగా ఆయన విదేశాలకు వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. “అక్రమ మైనింగ్‌పై ప్రశ్నిస్తే కేసులు పెడతారా? నేను ప్రజల కోసం పోరాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క లాంటి వారు నాపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ప్రజల సమస్యల్ని ఎత్తి చూపితే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరా?” అంటూ మండిపడ్డారు.“నాకు కేసులంటే భయమేమీ లేదు. ఎన్నిసార్లు అరెస్ట్ చేసినా వెనక్కి తగ్గేది లేదు. ప్రజల కోసం, తెలంగాణ భవిష్యత్ కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది,” అని స్పష్టం చేశారు. తన అరెస్టు పూర్తి రాజకీయ ఉద్దేశాలతో జరిగిందని ఆయన విమర్శించారు.కౌశిక్ రెడ్డిని ఎయిర్‌పోర్టు నుంచి పోలీసు వాహనంలో అదుపులోకి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ అరెస్టు వ్యవహారంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే

### బక్కి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాష్ట్ర చైర్మన్



(మనసాక్షి గొంతుక) భువనగిరి/- మహనీయుల చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈరోజు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వెటర్నరీ శాఖ సమావేశ హాల్లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పూలే అంబేద్కర్ చిత్రపతాలకు పూలమాలలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ల సామాజిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ తన కార్యక్రమాల వల్ల భవిష్యత్ తరాలకు మంచి విజ్ఞానాన్ని అందివ్వాలని ఆకాంక్షించారు, సమాజంలో విజ్ఞానం ద్వారా మాత్రమే సామాజిక అంతరాలు ఛేదించవచ్చాన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక పరివర్తన తీసుకురావడం కోసం కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయమని, ఆపేరుతో నాలెడ్జ్ సెంటర్ నడపడమే గొప్ప ఆలోచన అని అన్నారు. చదువు వల్ల మాత్రమే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ప్రతీ ఒక్కరూ దినపత్రికలు చదవాలని దీనివల్ల విజ్ఞానం అందుతుందని అన్నారు. గౌతమ బుద్ధుడి కాలం నుండి జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం అయిందని, ప్రతీ పౌరుడికి సామాజిక స్పృహ ఉండాలని అది పుస్తక పఠనం ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుకు కృషి జరగాలని అన్నారు. ప్రతీ విషయంలోను సమగ్ర అవగాన ఉంటే సమాజంలో ముందుకు వెళ్ళడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తే మాట్లాడుతూ ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లను ప్రోత్సహించేందుకు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ప్రాథమికంగా వెంటనే నాలెడ్జ్ సెంటర్ కి దినపత్రికలు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు బానోతు భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ మల్లారెడ్డి. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ లు ప్రసంగించారు. భువనగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కనకుంట్ల శ్రీరేఖ బాబురావు, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, సంతోషిమాత దేవాలయ కమిటీ మెంబర్ నాగరం శంకర్, మాజీ కౌన్సిలర్ బట్టుపల్లి అనురాధ సందేశాలు ఇచ్చారు. నిర్వాహకులు, స్వరూప, సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, బొట్ల రమేష్, నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ, మేడి కోటేష్, రాము, అందే సాయి, రమేష్ కోటి , ఎస్. జైపాల్, డిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్తయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, నర్సింహ నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.